GHMC hmda TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout's, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

Happy 75th Independence Day
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
మంగళవారం 30-06-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# గురుకులం కానే కాదది..
# అది మేకల దొడ్డి

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, అండ్ జూనియర్ కాలేజీ, కందుకూర్ బ్రాంచ్, నాదర్‌గూల్‌లోని దయనీయ పరిస్థితులపై హైకోర్ట్ న్యాయవాది, బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు, పోలె విష్ణు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్‌ను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇది గురుకుల పాఠశాల కాదని, మేకల దొడ్డి" అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రిన్సిపాల్‌తో పాటు సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## కందుకూర్ సోషల్ వెల్ఫేర్ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి
### హైకోర్ట్ న్యాయవాది పోలె విష్ణు ఆగ్రహం
**బెడ్స్ లేవు, ప్యాన్లు లేవు - మలమూత్ర వాసనతో నరకయాతన..**

తన ఇద్దరు కుమారులకు 5వ తరగతిలో అడ్మిషన్ రావడంతో, స్కూల్‌ను పరిశీలించేందుకు వెళ్లిన పోలె విష్ణు, అక్కడి పరిస్థితులు చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఒకే గదిలో నేలపై పడుకోవడం, అక్కడే చదువుకోవడం గమనించి విస్తుపోయారు. గదులకు కిటికీలు లేవని, డోర్లు లేవని, కనీసం ప్యాన్లు కూడా లేవని అన్నారు. చెత్తాచెదారం, పగిలిన సిమెంట్ గదులు, మట్టితో నిండి ఉన్నాయని వివరించారు. బాత్‌రూమ్‌లలో పగిలిన సీసాలు, పాడైపోయిన బట్టలు వేలాడుతున్నాయని, అక్కడి నుంచి ఎలుకలు వచ్చి విద్యార్థులను కరుస్తున్నాయని ఆరోపించారు. వాన, చలికి, దోమలకు తోడుగా అపరిశు

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):

మిగతా 2లో



## ఫ్యూచర్ సిటీ పై సబితా ఇంద్రారెడ్డికి ఎందుకింత వ్యతిరేకం..!

- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని బి ఆర్ ఎస్ పార్టీ ఓర్వలేక పోతుంది
- ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడమే.....బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కక్ష సాధింపు చర్యల...?
- కెటిఆర్ కాంగ్రెస్ పార్టీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన జిల్లా నాయకులు
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి



7లో

## తండ్రి హత్య కేసులో కుమారుడికి యావజ్జీవ కారాగార శిక్ష



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 29: సంగారెడ్డి జిల్లా కొండాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన తండ్రి హత్య కేసులో నిందితుడికి సంగారెడ్డి నాల్గవ అదనపు జిల్లా అండ్ సెషన్స్ న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. నిందితుడు పద్మటి అశోక్ రెడ్డి తన తండ్రి పద్మటి మాధవరెడ్డిని భూమి విక్రయ వివాదం నేపథ్యంలో హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో బలమైన శాస్త్రీయ సాక్ష్యాధారాలను సమర్పించిన పోలీసులు, సమర్థవంతంగా వాదనలు వినిపించిన ప్రభుత్వ న్యాయవాది కృషితో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ. 2,200 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ప్రభుత్వ న్యాయవాదిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

# గురుకులం కానే కాదది.. అది మేకల దొడ్డి.

భ్రతతో ఇనుప తలుపులకు జంకు పట్టి, విద్యార్థులు మూత్ర, మల విసర్జనకు వెళ్లేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్ గోడలు వ్యర్థంతో నిండి, కుళ్లిన వాసనలోనే విద్యార్థులు భోజనం చేస్తున్నారని తెలిపారు. మెట్ల కింద చెత్త కారణంగా, క్రిమికీటకాలు హాస్టల్ గదుల్లోకి వచ్చి పిల్లలను కుడుతున్నాయని చెప్పారు. సెకండ్ ఫ్లోర్‌లో మూత్ర వాసనలు, సిగరెట్లు, గుట్కాలు తిని అక్కడే మలమూత్ర విసర్జన చేస్తున్నారని ఆరోపించారు.





**దళిత విద్యార్థులపై వివక్ష - ప్రభుత్వ వైఫల్యమని విమర్శ**

పసి హృదయాలు తమ ఆవేదనతో ఏడుస్తూ.. వేరే స్కూల్‌కు తరలించమని వేడుకుంటున్నారన్నారు. అమ్మానాన్నలు చదివించలేని స్తోమత లేక, ఇక్కడ వేశారని బోరున విలపిస్తున్నారని పోలె విష్ణు తెలిపారు. చీకట్లో నిద్రమత్తులో మలమూత్ర విసర్జనకు వెళ్లి కిందపడినా, పట్టించుకునే దిక్కులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్, సిబ్బంది ఉండే గదులు ఈ విధంగా ఉండవు కదా.! కేవలం దళితులనే చులకన భావంతో, స్కూల్ ప్రిన్సిపాల్ విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం బయటికి చెబుతున్న విధంగా వాస్తవికత లేదని ఆయన స్పష్టం చేశారు. బిల్డింగ్ ఓనర్‌పై, ప్రిన్సిపాల్‌పై తక్షణ చర్యలు తీసుకుని, బిల్డింగ్ మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. పిల్లలకు బెడ్స్, చదువుకునే గదులు, టేబుల్స్, విశాలమైన డైనింగ్ హాల్స్, తరగతి గదులు ఏర్పాటు చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పట్టించుకోవడం లేదని, జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పట్టించుకోకపోతే రాష్ట్ర వ్యాప్త నిరసనలకు దిగుతామని హెచ్చరించారు.







# డ్రగ్స్ నిర్మూలనలో విద్యార్థులు ముందుండాలి

**క్రైమ్ మిర్రర్,మంగపేట:** మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని,ఎవరైనా విక్రయించిన,సేవించిన సంఘటనలు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని ఏటూరునాగారం సిఐ సూర్య ప్రకాష్, ఎస్సై టివీఆర్ సూరి అన్నారు.సోమవారం మండలంలోని కమలాపురం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సిఐ సూర్య ప్రకాష్,ఎస్సై టివీఆర్ సూరి డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి మాదకద్రవ్యాల నిర్మూలన పై మంగపేట పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సూర్య ప్రకాష్, ఎస్సై టివీఆర్ సూరి మాట్లాడుతూ చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన డ్రగ్స్ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు.

# చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

**-నల్లగొండ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్ రావు**

**-మున్సిపల్ చైర్ పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్,జూన్ 29, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని నలగొండ లైన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ తీగల మోహన్రావు అన్నారు. సోమవారం వలిగొండ రోడ్డులోని లయన్స్ భవన్ నందు నిర్వహించిన, లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ 11వ ప్రమాణ స్వీకార ఉత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లైన్స్ క్లబ్ ముఖ్యంగా విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, పేద విద్యార్థులకు సహాయం వంటి రంగాలలో లైన్స్ క్లబ్ చేస్తున్న సేవలు సమాజానికి ఎంతో ఉపయోగ పడుతున్నాయని కొనియాడారు. లైన్స్ క్లబ్ ప్రపంచవ్యాప్తంగా 210 దేశాల్లో విస్తరించి 15 లక్షల సభ్యులతోటి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం వందల కోట్ల రూపాయల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుని చౌటుప్పల్ లో ఉచిత కంటి ఆసుపత్రి నిర్మించి, పది సంవత్సరాలుగా వేల మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం, జిల్లాలోనే మంచి గుర్తింపు పొందడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు ఎండి ఆతార్ పాషా, కార్యదర్శి దాచేపల్లి రాజు, కోశాధికారి బత్తిని రఘు లను లైన్స్ క్లబ్ ఫస్ట్ వాయిస్ డిస్టిక్ గవర్నర్, కోడె సతీష్ లచే ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. లైన్స్ క్లబ్ చౌటుప్పల సేవ క్లబ్బులో సభ్యులుగా ఉండడం ఎంతో అదృష్టమని చౌటుప్పల్ పుర చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ అన్నారు. లైన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలని, సేవా భావంతో పనిచేస్తున్న ప్రతి సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, పోలోజు శ్రీనివాస చారి, గోషిక కరుణాకర్, మొగుదాల రమేష్,



బాచుపల్లి రవీందర్, తిరందాస్ జగన్నాథ్, సిలివేరా మంగయ్య, ఉప్పు ఆంజనేయులు, నాంపల్లి రమేష్, కొసనం రాంరెడ్డి, కాసుల వెంకటేశం, కటకం ప్రశాంత్, కామిశెట్టి చంద్రశేఖర్, తిరుమలరెడ్డి, గోపగౌనీ లక్ష్మణ్, దాచేపల్లి శ్రీను, భాస్కర్ రెడ్డి, పనిందర్, పోలోజు రాజు, శ్రీనివాస చారి, వనం రాజు, వేముల నరసింహ, సత్యనారాయణ చారి, కాంశెట్టి భాస్కర్, అనిల్, ప్రతాపరెడ్డి, సంపూర్ణ చారి పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

క్రైమ్ మిర్రర్,మంగపేట: బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా నాయకుడు బాడీష నాగ రమేష్ అన్నారు.మండలంలోని మల్లూరు గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గుండారపు నర్సయ్య,సిలివేరు భద్రయ్య అనే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబాన్ని సోమవారం బాడిశ నాగ రమేష్ స్థానిక మల్లూరు బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి వారి కుటుంబాలను పరామర్శించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం స్థానిక నాయకులు సేకరించిన నగదును గుండారపు నర్సయ్య కుటుంబానికి రూ,5000 మరియు సిలివేరు భద్రయ్య కుటుంబానికి రూ, 5000 చొప్పున జిల్లా నాయకుడు బాడిష నాగ రమేష్ చేతుల మీదుగా అందజేశారు.అనంతరం తిమ్మంపేట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పూజారులు గోనె రజిత,రామయ్య ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి బాడీష నాగ రమేష్ హాజరవగా పూజరులు డప్పు చెప్పుళ్ళతో ఆహ్వానించి శాలువా కప్పి సన్మానించారు.ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిలక మధ్రి రాజయ్య,పూస ఉపేందర్ ,పూసల నరసింహారావు, జిమట నాగేష్,తోకల జగదీష్, పూస వినయ్, గోనె విష్ణు, గోనె బాలు, పూస వేణు, పూస స్వామి,బోడ లక్ష్మి నారాయణ, పూస సనిత్ కుమార్, యశ్వంత్, సిద్ధు, గోనె జగన్ అకినేపల్లి మల్లారం గ్రామ కమిటీ అధ్యక్షులు రూపా భద్రయ్య,తిమ్మాపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు కొమరం పుల్లారావు,శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ వైస్ చైర్మన్ బాడిశ నవీన్ ట్రస్ట్ సభ్యులు మునిగేల మహేష్,మండల సంతోష్, సోషల్ మీడియా విభాగం మునిగేల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



యాదాద్రి జిల్లా, జూన్ 29,క్రైమ్ మిర్రర్: వివిధ సమస్యలపై ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలిసి, వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 69అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి అందిన దరఖాస్తులలో రెవిన్యూ శాఖ 31, జిల్లా గ్రామీణాభివృద్ధి 7, సర్వే ల్యాండ్ 6, మున్సిపాలిటీ 6, వ్యవసాయ 4, సంక్షేమ శాఖ 3, ,ఆర్టీసీ 2, జిల్లా పరిషత్ 2, చేనేత , కోపరేటివ్, సమాచార శాఖ, విద్య, బి.సి వెల్ఫర్, హౌసింగ్, వైద్య ఆరోగ్య, పంచాయతీ,శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో , సిఈఓ జెడ్పి సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, డి. ఆర్.ఓ జయమ్మ, పిడి హౌసింగ్ అలివేలు , ఆర్డీవో కృష్ణారెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణపై కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన

**క్యాతనపల్లిలో పర్యటించి బీఎల్ఓల పనితీరుపై సమీక్ష... డబుల్ ఓట్లపై హెచ్చరిక**



రామకృష్ణాపూర్ జూన్ 29 (క్రైమ్ మిర్రర్) : ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించిన ఆయన, బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటరు గణన ఫారమ్‌లు పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించి, వారి పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించేందుకు ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి అందజేసిన గణన ఫారమ్‌లను పూర్తి వివరాలతో నింపి నెల రోజుల గడువులోగా అధికారులకు అందజేయాలని సూచించారు.గడువులోగా ఫారమ్‌లు సమర్పించని వారి పేర్లను డ్రాఫ్ట్ ఓటరు జాబితా నుంచి తొలగించి, అనంతరం నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో నివాసం మారిన వారు, డబుల్ ఓటర్లు ఎక్కువగా ఉండటంతో ప్రక్రియ కొంత నెమ్మదిగా సాగుతోందన్నారు. క్యాతనపల్లిలో ఇప్పటికే దాదాపు 50 శాతం ఫారమ్‌ల పంపిణీ పూర్తైందని, మరణించిన ఓటర్ల వివరాలను సేకరించి జాబితా నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు.ఒక వ్యక్తికి ఒకే ఓటు హక్కు మాత్రమే ఉంటుందని, రెండు ప్రాంతాల్లో ఓటు నమోదు చేసుకోవడం చట్టవిరుద్ధమని కలెక్టర్ స్పష్టం చేశారు. కావాలని తప్పుడు వివరాలతో రెండు చోట్ల ఓటు నమోదు చేసుకునే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో బీఎల్ఓలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు బాధ్యతగా ఒకే ఫారమ్‌ను సరైన వివరాలతో నింపి అధికారులకు అందజేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# శ్రీ క్రిష్ణగిరి పాదాల గుట్టపై... క్రిష్ణ పాదాల స్థాపన ఓ చారిత్రాత్మక గట్టం

**సనాతన కాలం నాటి ఈ గుట్ట ఓ దైవాంశ వర ప్రసాదం.**

**భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లబోతున్న శ్రీరాధ క్రిష్ణ ఆలయ క్షేత్రం.**



క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : క్రిష్ణం వందే జగద్గురుం... అంటూ ఒక పక్క భక్తుల గుండెల్లోంచి హరి నామాలు... మరో పక్క వేద పండితుల, నాని పంతుల ఆధ్వర్యంలో మరకత శివలింగ నామకరణ భక్తుడు, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ కుటుంబ సభ్యులచే సోమవారం పౌర్ణమి 29న జరిగిన క్రిష్ణ పాదాల స్థాపన, ధార్మిక పూజలు చూపరులకు కనువిందు చేశాయి. గుట్టపైన కింద ఎటు చూసిన క్రిష్ణ భజనలు, కాశాయ జెండా రెపరెపలు, ప్రకృతి అందాలు భక్తుల హృదయాలను పులకింప చేసాయి. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా, నవాబ్ పేట్ మండలం, గుబ్బడి పత్తెపురం గ్రామంలో శ్రీ రాధా క్రిష్ణ గోమాత విగ్రహ స్థాపనలు ఈ సంవత్సరం మార్చి నెల 24, 25 తేదీలలో వేద పండితులు నాని పంతులు ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా జరిగిన విషయం తెలిసిందే. గత ఏప్రిల్ మే నెలలో పౌర్ణమి పర్వదినానాలలో ఆ అరుణాచలేశ్వర గిరి ప్రదక్షిణలను తలపించే భక్తి భావాన్ని కలిగించేలా గిరి ప్రదక్షిణలు కూడా జరుగుతున్నాయి. సనాతన ధర్మం, పురాతన ఆలయాలను, వాటి చరిత్రలను నేటి సమాజానికి చూపాలన్న ఆశయంతో చందిప్ప మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవ రాష్ట్ర స్థాయి ధర్మకర్త అవార్డు గ్రహీత, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్ (సతీష్ కుమార్) తన తల్లి తండ్రులు కీ.శే.సాయిలు, పద్మమ్మల పేరిట జూన్-29 పౌర్ణమి నాడు గుట్టపై వేద మంత్రోచ్ఛరణల మధ్య వైభవంగా స్థాపనలు కావడం సనాతన ధర్మం వెలుగు చూసినట్లు కావడం విశేషం. గుబ్బడి పత్తెపురం గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల వారు అధిక సంఖ్యల రావడం జరిగింది. ఉదయం నుండి ప్రాంగణంలో అధ్యాత్మిక వాతావరణం మనసులను భక్తి పారవశ్యం తో పులకింప చేసింది. అనంతరం గిరి ప్రదక్షిణకు వచ్చిన భక్తులందరికి స్వామి వారి తీర్థ ప్రసాదాలతో పాటు, భోజన వితరణ కూడా జరిగింది. అథితులకు స్థాపన చేసిన వారికి కళావతి, నరేష్ కుమార్ మరియు శ్రీరాములు కు గ్రామ పెద్దలు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి శ్రీశ్రీశ్రీ చిన్న జీయార్ స్వామి ధర్మ ప్రచార సంస్కార విభాగ్ భాగ్యనగర్ కోఆర్డినేటర్, భాగ్యనగర్ జిల్లా ఛత్రపతి శివాజీ యువసేన భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ బైలూరు యూగేష్ ప్రభూజీ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో భగవద్గీత ఉండాలని, ప్రతీ రోజు గుడికి రావాలని తద్వారా మంచి మార్గానికి ఉన్న అలవాట్లు తెలుస్తాయని తెలిపారు. ప్రతీ తల్లి ఒక జీజియా భాయి లా తమ కొడుకులను శివాజీ లా పెంచాలని పేర్కొన్నారు. ఈ గ్రామంలో సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ గుడి నిర్మాణానికి ముందుకొచ్చి, గ్రామస్తుల సహాకారంతో అభివృద్ధి చేయడం పూర్వజన్మ సుకృతం అన్నారు. క్రిష్ణగిరి పాదాల గుట్టపై నరేష్ కుమార్ తల్లిదండ్రులు కీ.శే.సాయిలు, పద్మమ్మల పేరిట అందమైన క్రిష్ణ పాదాలను ఈ పౌర్ణమి నాడు స్థాపన చేయడం మళ్లీ పూర్వ చరిత్రను తిరగరాసినట్లు అయ్యిందని కొనియాడారు. చక్కని వాతావరణంలో ఉన్న ఈ ఆలయ అభివృద్ధికి తాను కూడా కృషి చేస్తానన్నారు. సనాతన ధర్మం, ప్రకృతి పెంపకం పై శ్రద్ధ వహిస్తున్న నరేష్ కుమార్ సేవలు అభినందనీయమన్నారు. పాదుకల స్థాపన చేసిన నరేష్ కుమార్ తో పాటు అక్క నాగమణిలను ఆయన సన్మానించడం జరిగింది. అనంతరం ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా నరేష్ కుమార్ తో పాటు గ్రామస్తులు స్వామి వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రాంలక్ష్మయ్య, భూపతిరెడ్డి, ముదిరాజ్ జంగయ్య, రాజు, నీల జంగయ్య, సేవా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ జైరాం రెడ్డి, వైస్ ప్రెసిడెంట్-2 కార్తిక్, జెనరల్ సెక్రటరి వేేంద్ర చారి, కళావతి, శ్రీరామ్, అంతగోని నర్సింహగౌడ్, జీ.ఎం.కె. ఫౌండేషన్ చైర్మన్ మణికంఠ, శ్రీశైలం గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీను, మాజీ సర్పంచ్ రాంచందర్, మరాఠి వెంకటేష్, సుధాకర్, హరి, రమేష్, శేఖర్, శ్రీను, కార్తిక్, రాములు గౌడ్, నారాయణ, భజన మండలి జంగయ్య, అనంతయ్య, విద్యార్థిని, విద్యార్థులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన...

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు**

**కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్.**



**క్రైమ్ మిర్రర్ కోరుట్ల (జూన్ 29):** కోరుట్ల పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ఆసుపత్రి సూపరిండెంట్ సునీతారాణి లతో కలిసి సందర్శించిన తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఈసందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ సునీతారాణి మాట్లాడుతూ డయాలసిస్ పేషంట్ లకు మొదటి అంతస్తులో చికిత్స రూం ఉండడం వలన రోగులకు ఇబ్బంది కలుగుతున్న విషయాన్ని జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నాడు గత 8 సంవత్సరాల క్రితం ఆక్సిజన్ ప్లాంట్ మంజూరు ఐనా ఇప్పటి వరకు ఉపయోగంలోకి రాలేదన్నారు ప్రతి రోజు సుమారు 400-500 మంది పేషంట్ లు వస్తున్నారని వారికీ సుమారు 2 లక్షల రూపాయల విలువ గల మందులను పంపని చేయండి జరుగుతుందన్నారు. ప్రతి నెల 80-90 డెలివరీ లను చేయండి జరుగుతుందన్నారు ఇప్పటి వరకు సరైన పరికరాలు లేక పోవడం వల్ల ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ జువ్వాడి నర్సింగరావు దృష్టికి తీసుకెళ్లారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ఇటీవల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు మంత్రి గా ఉన్న సమయంలో 30 పడకల ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు కాని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కాకుండా హడావుడుగా అప్పటి వైద్య శాఖ మంత్రి హరీష్ రావు ఆసుపత్రి ప్రారంభించడం జరిగిందన్నారు. ఆసుపత్రి రోగులకు నీటి సమస్య ఉన్న విషయాన్నీ ఆసుపత్రి సుపరేండెంట్ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన మున్సిపల్ చైర్పర్సన్ నూతన బోరును వేయించడం జరిగిందని ఆసుపత్రి సూపరిండెంట్ సునీతరాణి తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణలో అలసత్వానికి తావివ్వొద్దు: మంత్రి వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్,జూన్ 29?క్రైమ్ మిర్రర్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా, ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు.క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భీమా గార్డెన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బూత్ స్థాయి ప్రతినిధుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైనదని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా బూత్ స్థాయి ప్రతినిధులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. నిర్లక్ష్యం కారణంగా ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో నుంచి మిస్ కాకుండా చూడాలని, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు విధులు నిర్వహించాలని కోరారు.బూత్‌వారీ కార్యాచరణ, ఇంటింటి పర్యటనలు, కొత్త ఓటర్ల గుర్తింపు, జాబితాలో అవసరమైన సవరణలు, బూత్ స్థాయి అధికారులతో సమన్వయం వంటి అంశాలపై ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు అమూల్యమైనదని, ప్రతి అర్హుడి ఓటు హక్కు పరిరక్షణకు కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి అబ్దుల్ అజీజ్, జిల్లా కార్యదర్శులు మహంకాళి శ్రీనివాస్, బానేష్, కౌన్సిలర్లు శ్రీనివాస్, మల్లేష్, ప్రభాకర్, పట్టణ ఉపాధ్యక్షులు పనాస రాజు, మొట్టె సుధాకర్, పార్టీ నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలి

**యాదాద్రి జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి**

**యాదాద్రి జిల్లా,జూన్ 29, క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని జిల్లా విద్యాశాఖాధికారి బొల్లారం భిక్షపతి అన్నారు.గతంలో మూతపడిన భువనగిరి మండలంలోని బాలంపల్లి ప్రాథమిక పాఠశాలను తిరిగి ప్రారంభించి ఆయన చేతుల మీదుగా ప్రారంభించి మాట్లాడుతూ.. సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉండే ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందువలన అందరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని ఆయన కోరారు. ఈరోజు తిరిగి ప్రారంభించిన పాఠశాలకు పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం మొదలైన అన్ని సదుపాయాలను, ఉపాధ్యాయులను వెంటనే సర్దుబాటు చేయాలని మండల విద్యాధికారిని ఆదేశించారు. అనంతరం పాఠశాల తిరిగి ప్రారంభం కావడానికి పూనుకున్న గ్రామ సర్పంచ్ శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదనీ, ప్రైవేటు పాఠశాలలకు పంపించే తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి పెసరు లింగారెడ్డి,ఉపసర్పంచ్ కృష్ణ,మండల విద్యాధికారి ఆర్.రంగరాజన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్.అండాలు,ఉప సర్పంచ్ కృష్ణ, వార్డు సభ్యులు,సి.ఆర్పీ.అన్నపూర్ణ, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత వైభవోపేతంగా విఘ్నవిమోచక ఆంజనేయ స్వామి ప్రతిష్టాపనోత్సవం.



**క్రైమ్ మిర్రర్ కోరుట్ల (జూన్ 29):**కోరుట్ల పట్టణంలోని స్థానిక వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీ విఘ్న విమోచక ఆంజనేయస్వామి నూతన దేవాలయం ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతిష్ట కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వెలుమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగ్ రావు నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి కృష్ణారావు మున్సిపల్ చైర్మన్ తిరుమల గంగాధర్జ దంపతులు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సేనాపతి ప్రవీణ్ కుమార్ సేనాపతి ఆచార్య కృష్ణచంద్ర వారికి స్వామివారి శేష వస్త్రాన్ని బహుకరించి వేద ఆశీర్వచనములు అందించారు. అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి నరసింగరావు ,జువ్వాడి కృష్ణారావు ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే అంతేకాకుండా కోరుట్ల పట్టణ నాయకులు భక్తులు అధిక సంఖ్యలో ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చి స్వామివారి అనుగ్రహాన్ని పొందారు ఇట్టి ప్రతిష్ట కార్యక్రమంలో కోరుట్ల పట్టణ సంస్కృతి సేవా సమితి బజరంగ్ దళ్ కార్యకర్తలు అలాగే వేణుగోపాలస్వామి దేవాలయ భక్త బృందం విశేషంగా సహాయ సహకారాలు అందించారు ఆలయానికి వచ్చిన భక్తులకు చక్కటి సదుపాయాలను కల్పించి అన్నదానాన్ని నిర్వహించారు వేద పండితుల మంత్రోచ్ఛారణలచే కాలువ గడ్డ వీధులు సరికొత్త పండగ వాతావరణం రూపొందాయి ప్రతిష్ట కార్యక్రమంలో చిన్నారి శ్రీకృతి చేసిన శ్రీమద్రామాయణ నృత్య రూపకం అందరినీ విశేషంగా ఆకట్టుకుంది ఆలయ అర్చకులు భక్తులందరికీ తీర్థప్రసాదాలను అందజేశారు.

## లార్డ్స్ హై స్కూల్‌లో ఉత్సాహంగా "బెలూన్స్ డే"

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** జిల్లెలగూడలోని లార్డ్స్ హై స్కూల్లో చిన్నారుల కోసం "బెలూన్స్ డే" వేడుకలను అత్యంత ఉత్సాహంగా, రంగురంగుల వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థులు వివిధ రంగుల బెలూన్లతో పాఠశాలకు వచ్చి సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ, విద్యా సంవత్సరం ప్రారంభంలో బెలూన్స్ డే వంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల చిన్నారులు వివిధ రంగులను గుర్తించడం నేర్చుకోవడంతో పాటు, వారి విద్యా ప్రయాణం కూడా ఈ రంగుల్లాగే ఆనందమయం, విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, బెలూన్లు చిన్నారులకు ఎంతో ఇష్టమైనవి కావడంతో ఈ కార్యక్రమం వారి ముఖాల్లో చిరునవ్వులు పూయించిందని, విద్యార్థుల ఆనందోత్సాహాలు అందరినీ ఆకట్టుకున్నాయని తెలిపారు. డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ, చిన్నారులతో కలిసి బెలూన్ల కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా అనిపించిందని, విద్యార్థుల ఉత్సాహం తనను కూడా ఆకట్టుకుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. ఎల్. మారియన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం బెలూన్ బ్రేకింగ్, కిక్ ఆఫ్ ది బెలూన్, బెలూన్ ర్యాలీ వంటి వినోదాత్మక పోటీలను నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. బెలూన్లతో కళకళలాడిన పాఠశాల ప్రాంగణం చిన్నారుల కేరింతలతో సందడిగా మారింది.





## కాలనీల సమస్యల పరిష్కారం కోసమే ఫెడరేషన్

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి 59వ డివిజన్ జిల్లెల్లగూడ పరిధిలోని న్యూ గాయత్రి నగర్ ఎక్స్ రోడ్ సమీపంలో 11కేవీ హై టెన్షన్ కరెంటు పోల్ చాలా రోజుల నుండి పడిపోయే ప్రమాదం ఉన్నదని కాలనీలవాసులు ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఫెడరేషన్ సెక్రటరీ, బీజేపీ నాయకులు వంటేరు నర్సింహ్మా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జజాల మల్లారెడ్డి, నాగేశ్వర్ రావు, ప్రేమ్ చంద్ర రెడ్డి, శ్రవణ్ కుమార్ రెడ్డి, వేణుమాధవ్, భాస్కర్ తదితరులు సమస్యను ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఎస్ఈ, డిఈ, ఏఈ ల దృష్టికి తీసుకెళ్లి సమస్యను వివరించగా స్పందించిన అధికారులు అత్యవసర వర్కుగా గుర్తించి విద్యుత్ స్తంభాన్ని సరి చేయడం జరిగింది. శ్రీగాయత్రి నగర్ లో కరెంటు వైర్ల పైన నుండి భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు కరెంట్ వైర్ల పైన విరిగిపడే ప్రమాదం ఉందని గ్రహించి ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా చెట్ల కొమ్మలు యంత్రాల సాయంతో తొలగించడం జరిగింది. వంటేరు నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ ఫెడరేషన్ ప్రజల కోసం, కాలనీల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేయడం కోసం ఏర్పడిన ఫెడరేషన్ అని ప్రజలకు కాలనీలకు అండదండగా నిలుస్తుందని తెలియజేయడం జరిగినది.

## అనాథ విద్యార్థుల ఆశ్రమంలో ఘనంగా రియాన్ష్ యాదవ్ జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్ జూన్ 29, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కృష్ణ గోపాల్ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాక సతీష్ యాదవ్ కుమారుడు రియాన్ష్ యాదవ్ పుట్టినరోజును, అనాథ విద్యార్థుల మధ్య కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో విద్యార్థులచే కేక్ కట్ చేయించి రియాన్ష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలో గల దాదాపు 250 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ రియాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి భగవంతుడి ఆశీర్వాదంతో ఉన్నత విద్యలు అభ్యసించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని దీవించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి మహిళా మండలి సభ్యురాళ్లు మరియు సేవాసమితి సభ్యులు అందరూ పాల్గొని రియాన్ష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



# పల్స్ పోలియో, వైద్య సేవలపై ఆకస్మిక తనిఖీ

**మందమర్రి, మామిడిగూడలో డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్ పరిశీలన**





**మందమర్రి, జూన్ 29 (క్రైమ్ మిర్రర్) :** జిల్లాలో అందిస్తున్న వైద్య సేవలు, పల్స్ పోలియో కార్యక్రమం అమలును జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు కాసిపేట మండలం మామిడిగూడ ఉపకేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందుతున్న తీరును పరిశీలించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపకేంద్రం ద్వారా అందిస్తున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పల్స్ పోలియోతో పాటు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థంగా అమలు చేయాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు. 30 ఏళ్ళ పైబడిన వారికి అసంక్రమణ వ్యాధుల పరీక్షలు నిర్వహించి, వివరాలను ఆన్లైన్ పోర్టల్లో నమోదు చేయాలని ఆదేశించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ బాధితుల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేసి పర్యవేక్షించాలని చెప్పారు. క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా రోగులను గుర్తించి నిక్షయ్ పోర్టల్లో నమోదు చేయాలని, పోషకాహారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. పోర్టబుల్ ఎక్స్రే యంత్రం ద్వారా అవసరమైన పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మాతా--శిశు సంరక్షణలో భాగంగా గర్భిణుల నమోదు, నాలుగు విడతల వైద్య పరీక్షలు, వివరాలను మాతా--శిశు సంరక్షణ కార్డులో నమోదు చేయాలని తెలిపారు. హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించి, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని సూచించారు. ఆసుపత్రి ప్రసవాలు, తల్లి--శిశువులకు అవసరమైన టీకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో 14 సంవత్సరాలు నిండిన బాలికలందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్పీవీ టీకాను తప్పనిసరిగా వేయించి, గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. అలాగే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేజీబీవీ పెండింగ్ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**యాదాద్రి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు**



**-యాదాద్రి జిల్లా, జూన్ 29,క్రైమ్ మిర్రర్:** కేజీబీవీ పాఠశాలల్లో పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి , మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని విద్యార్థులకు కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్స్ తో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్,జిల్లా విద్యశాఖ అధికారి భిక్షపతితో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్... పాఠశాలల్లో ఇంకా పూర్తికాని పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పెండింగ్‌లో ఉన్న నిర్మాణ, మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన ఆహారం అందించాలన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, కాంపౌండ్ వాల్స్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల పరిధిలో వీధి కుక్కలను లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పనుల నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా నిర్ణీత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. పనులలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి బి.భిక్షపతి, సంబంధిత అధికారులు, పాఠశాల ప్రత్యేక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించాలి

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి జిల్లా,జూన్ 29, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని యాదగిరిగుట్ట మండలంలో ఉన్న దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో, సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పోవేర్టీ సౌజన్యంతో ప్రత్యేకంగా అందించిన ఆటో వాహనాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వారి చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. దివ్యాంగులకు మెరుగైన సేవలు అందించడంలో ఈ ఆటో వాహనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి అదనపు డీఆర్డీఓ , డీపీఎంయు,డీపీఎంస్ ,ఏపీఎం జిల్లా సమాఖ్య ఓబీ సభ్యులు, ఏపీఎంలు, ఎన్ఎస్ సిసి కార్యకలాపాల సిబ్బంది, ఆయాలు, దివ్యాంగుల పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన మారని దళితులు బతుకులు

- దున్నుకొని బతకడానికి భూమి లేదు, ఉండడానికి ఇంటి స్థలం లేదు
- వివక్షత పోదు, ఉన్న చట్టాలు అమలు కావు
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ

**బీబీనగర్, జూన్ 29(క్రైమ్ మిర్రర్):** దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడిచిన దళితుల బ్రతుకుల్లో మార్పులు రాలేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ఆవేదన వెలిబుచ్చారు. దున్నుకొని బతకడానికి సెంటు భూమిలేని దళితులు నేటికీ వందలాది మంది ఉన్నారని, ఉండడానికి ఇంటి స్థలం లేక ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని తెలిపారు. సోమవారం బీబీనగర్ మండల పరిధిలోని మగ్దుంపల్లి గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళిత (ఎస్సీ) వాడను సర్వే చేసి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టమున్న , పౌర హక్కుల చట్టమున్న , జస్టిస్ పున్నయ్య సిఫారసులు ఉన్న గ్రామాలలో నేటికీ వివక్షత కొనసాగడం చాలా దారుణమని అన్నారు. మొగ్దుంపల్లి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ దగ్గర డబ్బులు తీసుకుందామంటే వివక్ష , ఉపాధి పని ప్రదేశం దగ్గర మంచినీళ్లు తాగుదామంటే వివక్ష , స్కూల్లో పిల్లలకు మధ్యాహ్న భోజనం వండుదామంటే వివక్ష ఎంత కాలం వివక్షత కొనసాగుతుందని అధికారులను ప్రశ్నించారు. గ్రామంలో కులవివక్షత రూపాలను రూపుమాపడానికి జిల్లా, మండల యంత్రాంగం ఏం చేస్తున్నారని ప్రశ్నించారు...? దళితులు నివసించే వాడలో నీళ్ల ట్యాంకు ఉండదు, అంగన్వాడి బడికి పిల్లలను పంపుదామంటే రెండు కిలోమీటర్ల దూరం పంపాలి, కమ్యూనిటీ హాల్ ఉన్న కూర్చునే పరిస్థితి లేదు, ఇంకా అన్ని బజార్లలో వీధిలైట్ల సమస్య దళితులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 56 కుటుంబాలు ఉన్న దళితుల్లో నేటికీ 14 కుటుంబాలు సెంటు భూమిలేదని తెలిపారు. 17 మందికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా గ్రామంలో ఉన్న సర్వే నెంబరు 273, 276 లోని 15 ఎకరాల భూమిని భూమి లేని పేదలకు పంపిణీ



చేయాలని, ఎస్సీ కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 9 లోని 1-30 గుంటల భూమిని ఇండ్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణం నూతన కమిటీ హాలు నిర్మాణం చేపట్టాలని, అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని, మినీ నీళ్ల ట్యాంక్ నిర్మాణం చేయాలని, మంచినీళ్ల ఫిల్టర్ ను ఏర్పాటు చేయాలని, రేషన్ షాపును కూడా ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేయాలని, అర్హత కలిగిన వితంతులకు, వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో జిల్లా వ్యాప్తంగా అన్ని దళిత వాడలను సర్వే చేసి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని నర్సింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బండారి శ్రీరాములు గ్రామ ప్రజలు పెరమండ్ల బాలరాజు, స్వామి, కిషన్, దానయ్య, బాలకిషన్, అబ్దుల్లాపురం తరుణ్, దప్పు భరత్, శంకర్, పెరమండ్ల పోచమ్మ, సుజాత, చిన్న పోచమ్మ, బండారి జ్యోతి, పద్మ, దప్పు సక్కుబాయి, అబ్దుల్లాపురం కలమ్మ, రావుల నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అనాథ విద్యార్థుల ఆశ్రమంలో ఘనంగా రియాన్ష్ యాదవ్ జన్మదిన వేడుకలు



**ఎల్బీనగర్ జూన్ 29, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** కృష్ణ గోపాల్ సేవా సమితి ఎగ్జిక్యూటివ్ సభ్యులు పాక సతీష్ యాదవ్ కుమారుడు రియాన్ష్ యాదవ్ పుట్టినరోజును, అనాథ విద్యార్థుల మధ్య కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో విద్యార్థులచే కేక్ కట్ చేయించి రియాన్ష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆశ్రమంలో గల దాదాపు 250 మంది విద్యార్థులకు అల్పాహారం అందజేశారు. కృష్ణ గోపాల్ సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ రియాన్ష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి భగవంతుడి ఆశీర్వాదంతో ఉన్నత విద్యలు అభ్యసించి తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని దీవించాడు. ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవా సమితి మహిళా మండలి సభ్యురాళ్లు మరియు సేవాసమితి సభ్యులు అందరూ పాల్గొని రియాన్ష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మునుగోడు శివాలయంలో పౌర్ణమి వేడుకలు

**అమ్మవారికి అభిషేకాలు అర్చనలు ,హోమం**

**మునుగోడు క్రైమ్ మిర్రర్ (జూన్ 29) :** మునుగోడు మండల కేంద్రంలోని ప్రాచీన శివరామ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా సోమవారం అమ్మవారికి అర్చన అభిషేకాలు నిర్వహించడం జరిగినది.తదనంతరం కుంకుమార్చన హోమం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.ఆలయ అర్చకులు కొండోజు నవీన్ కుమార్ శిష్యబంధం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన బి.ఎడ్. కళాశాల విద్యార్థులు

**చౌటుప్పల్,జూన్ 29,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఏ.యం.ఆర్.యం బి.ఎడ్. కళాశాల కు చెందిన బి.ఎడ్. నాలుగో సెమిస్టర్ విద్యార్థులు "హెల్త్ అండ్ వెల్-బీయింగ్" ప్రాజెక్టులో భాగంగా సోమవారం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ప్రజారోగ్య కార్యక్రమాలు, ఆరోగ్య పరిరక్షణ చర్యలు, యునాని వైద్యం, యోగ ద్వారా ఆరోగ్య సంరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యునాని వైద్యురాలు డా. రోజి మేరీ, యోగ ఇన్‌స్ట్రక్టర్ ఝాన్సీ పాల్గొని విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి, యోగ యొక్క ప్రాముఖ్యత, ఆరోగ్య సంరక్షణ పద్ధతులపై విలువైన సూచనలు అందించారు. కళాశాల విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. విద్యార్థులు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను సందర్శించి, ఆరోగ్య సేవల నిర్వహణపై ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ విద్యా పర్యటన విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహనను పెంపొందించడంతో పాటు, సమాజ ఆరోగ్య పరిరక్షణలో ఉపాధ్యాయుల పాత్రను అర్థం చేసుకునేందుకు ఎంతో ఉపయోగపడిందని కళాశాల యాజమాన్యం పేర్కొంది.

## పెద్దమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**ఆత్మకూరు(ఎం),జూన్29/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తుక్కాపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు, పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





## మహాజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం

**ఆత్మకూరు(ఎం),జూన్29/క్రైమ్ మిర్రర్:** ఎమ్మార్పియస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని హైదరాబాద్ లో వారి నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా దండోరా ప్రధాన నాయకత్వం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జిల్లాలో అమలు జరుగుతున్న ఉద్యమ కార్యాచరణ, పలు అంశాలపై వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ జూలై 7న ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రతి గ్రామంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మంద కృష్ణ మాదిగను కలసిన వారిలో ఎంఎస్పీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఇంజ వెంకటస్వామి మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,ఎమ్మార్పియస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ,ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ తదితరులు ఉన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు బాధ్యతాయుతంగా పాల్గొనాలి...

**తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.**

**క్రైమ్ మిర్రర్ కోరుట్ల (జూన్ 29):** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సర్ (ఎస్ఐఆర్ ఓటర్ల పరిశీలన) కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హులైన ఏ ఒక్కరి ఓటు కూడా తొలగిపోకుండా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణ 30వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజల వివరాల నమోదు ధ్రువీకరణ ప్రక్రియను పరిశీలించి ప్రతి అర్హుల వివరాలను తప్పకుండా నమోదు అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీ పై సబితా ఇంద్రారెడ్డికి ఎందుకింత వ్యతిరేకం..!

- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని బి ఆర్ ఎస్ పార్టీ ఓర్వలేక పోతుంది
- ఫ్యూచర్ సిటీని అడ్డుకోవడమే.....బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కక్ష సాధింపు చర్యల...?
- కెటిఆర్ కాంగ్రెస్ పార్టీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించిన జిల్లా నాయకులు
- రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రంగా రెడ్డి జిల్లా:ఫ్యూచర్ సిటీ అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏనుగు జంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరూ ఫ్యూచర్ సిటీ పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఇక్కడ ప్రాంతం అభివృద్ధి చెందడం తోపాటు ఇక్కడ ఉన్న భూములు రేట్లు పెరిగి ఇక్కడ ఉన్న పిల్లలకు ఉద్యోగాలు దొరుకుతాయని సంతోష పడుతూ ఉంటే టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆ పార్టీ నాయకులు ఇక్కడ ప్రజల అభివృద్ధిని అడ్డుకుంటూ అభివృద్ధి చెందడం వారికి ఇష్టం లేకుండా అడ్డుపడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అవాకుల చేవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఖబర్దార్ సబితమ్మ మరొకసారి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మహేశ్వరంలో తిరగకుండా చేస్తామని హెచ్చరించారు. పది సంవత్సరాలలో మంత్రిగా ఉండి ఏం అభివృద్ధి చేశారో చూపించాలన్నారు. ఫ్యూచర్ సిటీ పట్ల ప్రపంచ దేశాలే ఇక్కడ అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నాయని భారీ పెట్టుబడుల కోసం ముందుకు వస్తున్నారని అలాంటిది సబితా ఇంద్రారెడ్డి అడ్డుకోవడం మూర్ఖత్వం కాదని వారు ప్రశ్నించారు. భూమి పోయిన రైతులకు పది రేట్లు ఎక్కువగా భారీగా ఇచ్చి ప్లాట్లు కూడా ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని రైతులకు గత ప్రభుత్వ న్యాయం చేయకపోయినా మా ప్రభుత్వం న్యాయం చేశామని అన్నారు. ఫ్యూచర్ రద్దు చేస్తామనడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం కాదా అని అన్నారు. ఫార్మాసిటీ తీసుకువచ్చి ఇక్కడ ప్రజల ప్రాణాలు తీయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు. సబితా ఇంద్రారెడ్డి రెడ్డికి దమ్ముంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ఫార్మాసిటీ పేరుతో ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. సబితా ఇంద్రారెడ్డి కోటి రూపాయలకు భూమి ఇస్తామని అన్నారు కదా మీ భూమి ఉంటే ఇవ్వండి రెండు కోట్లకు ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలు కొనుగోలు చేస్తాం ఇక్కడ రైతులకు ఎకరాకు ఐదు కోట్లు ధర పలుకుతుందని భవిష్యత్తులో కోకాపేట మణికొండ లాగా కోట్ల



రూపాయల ధరలు భూములు రేట్లు పెరుగుతాయని అన్నారు. ఫార్మాసిటీ పై ప్రేమ ఉంటే తన సొంత ప్రాంతమైన చేవెళ్లలో ఎందుకు ఏర్పాటు చేయడం లేదని వారు ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీపై సబితా ఇంద్రారెడ్డి రాజకీయ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారా అని అన్నారు. రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ చేయాలనుకుంటే ఎప్పుడో చేసేవారని ఇక్కడ ప్రజల ప్రేమ తన ప్రాంతం అభివృద్ధి చెందడమే లక్ష్యంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. మీరు మీ కొడుకు రియల్ ఎస్టేట్ చేసి భూములు ఆక్రమించుకోలేద కబ్జా చేయలేదా అని ప్రశ్నించారు. మహేశ్వరం ప్రజా సంక్షేమ అభివృద్ధి ఏనాడూ పట్టించుకోలేదని అన్నారు. ఫ్యూచర్ సిటీలో విలీనం కావాలని వారి పార్టీ నాయకులు సర్పంచులు కోరుతున్నారని కానీ సబితా ఇంద్రారెడ్డి అడ్డుకుంటున్నారని రాబోయే రోజుల్లో ఇక్కడ ప్రజలు సబితా ఇంద్రా రెడ్డికి బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఇక్కడి ప్రాంతం ప్రజల అభివృద్ధి చెందడం సబితా ఇంద్రారెడ్డికి ఇష్టం లేక కుట్రలు చేస్తున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ఎవరు అడ్డుపడ్డ ఫ్యూచర్ సిటీ అడ్డుకోలేరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఏనుగు శ్రావణి,పీసీసీ సెక్రెటరీ జానకిరామ్,ఢిల్లీ శ్రీధర్, కొటగాళ్ల రాజ్ కుమార్, మహమ్మద్ రహీం, చెంచు గణేష్, తీగల జగదీష్ రెడ్డి, మహిళా ప్రెసిడెంట్ సమంత,నరేష్ నాయక్, కొండారెడ్డి,బోధ జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తా

**చౌటుప్పల్, జూన్ 29, క్రైమ్ మిర్రర్ :** మహిళల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ ముగుదాల పావని రమేష్ గౌడ్ తెలిపారు. సోమవారం చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక"ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి మోగుదాల పావని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై,కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 618 సంఘాలకు గాను 20 మహిళా సంఘాల సభ్యులకు సుమారు 192 మంది మహిళా సభ్యులకు చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ముఖ్య అతిధులతో కలిసి చీరలను పంపిణీ చేశారు. వివిధ వార్డుల కౌన్సిలర్లు వారి వారి వార్డుల మహిళ సంఘ సభ్యులకు చీరలను వారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ...మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత కోసమే ప్రభుత్వం ఈ ఇందిరమ్మ మహిళా శక్తి పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి, వారి అభ్యున్నతికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబర్లు,షాది ఖానా చైర్మన్ కరీం వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బంది, మున్సిపాలిటీకి సంబంధించిన వివిధ మహిళా సంఘాల లీడర్లు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# జాతీయ పార్టీల వైపు చూస్తున్న భారతీయ ఓటర్లు

- ఏ పార్టీకైనా జాతీయ దృక్పథం ప్రధాన అంశం
- రాష్ట్రాలను సొంత ఆస్తిల భావిస్తున్న పలు ప్రాంతీయ పార్టీలు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ప్రజాస్వామ్యంలో పార్టీల దృక్పథం ఎప్పుడూ ప్రజల ఆలోచనలకు, ఆకాంక్షలకు అనుగుణంగానే కొనసాగాలి. అందులో ముఖ్యంగా జాతీయ భావాన్ని పెంపొందించే విధంగా రాజకీయ పార్టీలు వ్యవహరించాలి. కొన్ని ప్రాంతీయ పార్టీలు పరిమితికి మించి ప్రాంతీయ భావజాలం చూపిస్తుంటే అది జాతి సమగ్రతను బలహీనపరుస్తుంది. భారతదేశాన్ని కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘకాలం పాలించడానికి ప్రధాన కారణాలు, అప్పట్లో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించే ప్రతిపక్ష పార్టీలు బలంగా లేకపోవడం, మెజార్టీ ప్రజల్లో అక్షరాస్యత లేకపోవడం, పాలన విషయాలు క్షేత్రస్థాయిలోని ప్రజలకు తెలియకపోవడం ప్రధాన కారణంగా ఉన్నాయి. సుధీర్ఘ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ పాలన వైఫల్యాలు, కొన్ని రాష్ట్రాలపై వివక్ష వలన పలు రాష్ట్రాలలో ప్రాంతీయ వాదం పేరుతో ప్రాంతీయ పార్టీలు ఏర్పడ్డాయి. ఆ ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చి తమ రాష్ట్రాలను పలు రంగాలలో అభివృద్ధి చేసుకోవడం జరిగింది. అదే సమయంలో ప్రాంతీయ పార్టీలో కేంద్రీకృత నాయకత్వం, అంతర్గత ప్రజాస్వామ్యం లోపించడం, అదే సమయంలో అధినేతల వారసులు పార్టీలోకి వచ్చి పార్టీ తమ వారసత్వ ఆస్తిగా, అలాగే రాష్ట్రాలు తమ ఆస్తి లాగా భావించడం జరిగి, అదే తరహాలో పాలన కొనసాగించడం జరుగుతూనే ఉన్నది, అందులో భాగంగానే పాలన అధికారాన్ని అంత తమ గుప్పిట్లో పెట్టుకుని జాతి సమగ్రతకు బదులుగా కేవలం ప్రాంతీయతకే పరిమితమై పాలన సాగించడంతోపాటు అంతే స్థాయిలో భారీ అవినీతికి కూడా పాల్పడ్డారు. ఎప్పుడైతే దేశంలో అక్షరాస్యత పెరగడం, అంతకుమించి సోషల్ మీడియా పెరిగిపోవడం, ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో ప్రజలకు ఆ సమాచారం చేరుకోవడం, ప్రభుత్వంలో ఎటువంటి నిర్ణయాలు తీసుకున్న ఆ నిర్ణయాలలో ఉన్న మంచి చెడును మేధావులు, విశ్లేషకులు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు అందించడం జరుగుతూనే ఉన్నది, ఈ పరిణామంతో ప్రజలకు




పాలనలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెరిగిపోవడం జరిగింది. తమ ప్రాంత అభివృద్ధి పేరుతోనో లేక తమ ఉనికిని చాటుకోవడం కోసమో, లేక అధికారం కోసం ఏర్పడిన ప్రాంతీయ పార్టీలు అధికారమే లక్ష్యంగా విచ్చలవిడిగా ప్రకటించిన ఉచిత పథకాలకు ఆశపడిన ఓటర్లు ప్రాంతీయ పార్టీలకు అధికారాని అప్పచెప్పారు, కానీ కాలక్రమేనా ప్రజలు తాత్కాలిక ప్రయోజనాలకు ఆశపడకుండా తమ భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలనే ఆలోచనతోపాటు ప్రాంతీయ విద్వేషం లేకుండా, మనమంతా భారతీయులమనే ఆలోచన నేటి యువతలో మొదలైంది. దీనికి నిదర్శనం పలు రాష్ట్రాలలో ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఇప్పటికైనా ప్రాంతీయ పార్టీలు ప్రాంతీయ తత్వాన్ని పక్కనపెట్టి జాతీయ దృక్పథాన్ని పెంచే విధంగా అలవాటు చేసుకోవాలి, తమ ప్రాంతా అభివృద్ధి పేరుతో పక్క రాష్ట్రాల పట్ల విద్వేషాన్ని రగిలించే విధానాన్ని మానుకోవాలి, లేనియెడల ఇదే విధానాన్ని కొనసాగించిన ఉత్తరాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల మనుగడ కష్టతరంగా మారిపోయింది, ఇదే పరిస్థితి దక్షిణాది రాష్ట్రాలలో కూడా ఏర్పడవచ్చు, జాతీయ భావనతో మనమంతా భారతీయులమనే భావన ఏ పార్టీకైనా ప్రధాన అంశం. ఇదే అంశాన్ని ప్రధానంగా చేసుకొని భారతదేశంలోని ఏ పార్టీ అయినా పాలన కొనసాగించాలి, అప్పుడే పార్టీ కైనా ప్రజలకైనా భవిష్యత్ తరాల కైనా మంచి భవిష్యత్తు అందుతుంది.



## కేవీ స్కూల్ బస్సు రామకృష్ణాపూర్ వరకు పొడిగించాలి

**జిల్లా కలెక్టర్‌కు విద్యార్థుల తల్లిదండ్రుల వినతి**

**రామకృష్ణాపూర్, జూన్29 (క్రైమ్ మిర్రర్) :** గుడిపేటలోని కేంద్రీయ విద్యాలయం కు నడుస్తున్న ఆర్టీసీ స్కూల్ బస్సు సర్వీసును రామకృష్ణాపూర్ వరకు పొడిగించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సుమారు 23 మంది విద్యార్థులు ప్రతిరోజూ గుడిపేట కేంద్రీయ విద్యాలయంలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ప్రస్తుతం స్కూల్ బస్సు మంచిర్యాల మీదుగా క్యాతన్‌పల్లి ఎక్స్‌రోడ్డు నుంచి గుడిపేట వరకు మాత్రమే నడుస్తోందని తెలిపారు. దీంతో రామకృష్ణాపూర్‌కు చెందిన విద్యార్థులు ముందుగా క్యాతన్‌పల్లి ఎక్స్‌రోడ్డు చేరుకుని అక్కడి నుంచి బస్సు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. బస్సు సౌకర్యం లేక చిన్నారులు, ముఖ్యంగా బాలికలు ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోందని తెలిపారు. ప్రస్తుతం నడుస్తున్న ఆర్టీసీ స్కూల్ బస్సును రామకృష్ణాపూర్ రామాలయం స్టేజ్ వరకు పొడిగిస్తే విద్యార్థులు సురక్షితంగా, సకాలంలో పాఠశాలకు చేరుకోవడంతో పాటు హాజరు శాతం కూడా పెరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బస్సు సర్వీసును త్వరితగతిన పొడిగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

## సిగాచీ సంస్మరణ సభకు అనుమతి నిరాకరణ.. సభ రద్దు

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి జూన్ 29:** పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదానికి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా జూన్ 30న నిర్వహించాల్సిన సంస్మరణ సభకు కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో సభను రద్దు చేస్తున్నట్లు బీఆర్ఎస్ ప్రకటించింది. బాధిత కుటుంబాలకు నివాళులర్పిస్తూ, పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీహెచ్ఈఎల్ చౌరస్తాలో ఈ సభను నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ, ప్రభుత్వ అనుమతి లభించకపోవడంతో రద్దు చేసినట్లు బిఆరెస్ పార్టీ వెల్లడించింది. సిగాచీ ప్రమాద బాధిత కుటుంబాలకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, ఇస్నాపూర్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, యువ నాయకుడు మేరాజ్ ఖాన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జన్వాడ దంపతుల ఆత్మహత్య కేసులో ముగ్గురు రిమాండ్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** జన్వాడలో ఇటీవల జరిగిన దంపతుల ఆత్మహత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మృతుడి సోదరుడు అరవింద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి ముగ్గురిని రిమాండ్‌కు తరలించారు. పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం, మృతురాలు పద్మ తండ్రి చంద్రయ్య, తల్లి శాంతమ్మ, మరిది వెంకటేష్ కలిసి చంద్రయ్య స్వగ్రామమైన జులకల్‌లో తమ ఇంటిలో బంగారు నిధి ఉందని, దానిని వెలికితీయడానికి డబ్బు అవసరమని మృత దంపతులను నమ్మించినట్లు ఆరోపించారు. ఈ నమ్మకంతో మృతుడు అప్పులు చేసి సుమారు రూ.10 లక్షలు వారికి ఇచ్చాడని, అనంతరం ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరగా వారు నిరాకరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం చంద్రయ్య, శాంతమ్మ, వెంకటేష్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సమాచారం. గమనిక: పై వివరాలు పోలీసు ఫిర్యాదు మరియు ప్రాథమిక దర్యాప్తు ఆధారంగా ఉన్న ఆరోపణలు మాత్రమే. కేసుపై తుది నిర్ణయం న్యాయస్థానం విచారణ అనంతరం వెలువడుతుంది.



## ప్రజావాణిలో పలు అభివృద్ధి పనుల గూర్చి మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ కు వివరించిన మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి.

**ఎల్బీనగర్ జూన్ 29 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రతి సోమవారం మల్కాజ్గిరి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమంలో భాగంగా, మాజీ జి హెచ్ ఎం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మ రెడ్డి డివిజన్‌లోని పలు సమస్యలపై కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి కి,ఎల్.బి నగర్ జోన్ అధికారులను కలిసి రానున్న బోనాల పండుగ దృష్ట్యా దేవాలయాల వద్ద చేపట్టాల్సిన పనులు, పెండింగ్‌లో ఉన్న సి.సి రోడ్ల పనులను అదేవిధంగా వర్షాకాలం దృశ్య డివిజన్లలో పలు ప్రాంతాల్లో ఉన్న నాలాలు,వాటర్ స్ట్రాగేషన్ పాయింట్స్ మరయు ఇతర సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. సమస్యలకు సానుకూలంగా స్పందించిన కమిషనర్ , ఎస్టిమేషన్ పూర్తైన, టెండర్ ప్రక్రియలో ఉన్న, ప్రారంభ దశలో ఉన్న అన్ని పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

